ప్రజాశక్తి

మంగళవారం 29 ఏప్రిల్ 2025

8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

పోకళ్లపై ప్రతాపం

తోపుడుబండ్లను తొలగిస్తున్న వీఎంసీ సిబ్బంది

ప్రజాశక్తి-విజయవాడ

చిరు వ్యాపారుల జీవనోపాధిపై అధికారులు ప్రతాపం చూపుతున్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వంలోని పెద్దలు, స్థానిక ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, అధికారులు చిరువ్యాపారులపై కక్ష బూనినట్లుగా వ్యవహరిస్తున్నారు. విజయవాడ లెనిన్ సెంటర్‌కు చెందిన బడా వస్త్ర వ్యాపారి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు ఫిర్యాదు చేశారని, అలాగే మునిసిపల్ మంత్రి పి నారాయణ సిఆర్‌డిఎ కార్యాలయానికి రాకపోకల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందనే ఫిర్యాదులు అందాయని, దాంతో విజయవాడ నగరపాలక సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విఎంసికి చెందిన టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, ఇతర విభాగాలకు చెందిన 25 మందికి పైగా దిగువ స్థాయి ఉద్యోగులు రంగంలోకి దిగి ఇష్టారాజ్యంగా లెనిన్ సెంటర్‌లో ఉన్న తోపుడుబండ్లను సోమవారం తొలగించారు. చెరుకు రసం బండ్ల దగ్గర నుంచి వివిధ రకాల వస్తువులు, సరుకులు విక్రయించుకునే సుమారు 50 తోపుడు బండ్లను ఆఘమేఘాల మీద అతిబలవంతంగా తొలగించారు. లెనిన్ విగ్రహం చుట్టూ అనుకొని ఉన్న తోపుడుబండ్లను తొలగించిన విఎంసి ఉద్యోగులు, వీటికి ఎదురుగా అధికార పార్టీ అండదండలతో వ్యాపారం చేసుకుంటున్న 25 వరకు (మిగతా 2లో)

లెనిన్ సెంటర్లో 50 తోపుడుబండ్లు తొలగింపు

ప్రాధేయపడినా పట్టించుకోని విఎంసి అధికారులు

అధికార పార్టీ అండ ఉన్న వారి జోలికి వెళ్లని వైనం

అధికారులతో మాట్లాడుతున్న చిరు వ్యాపారులు

మోడీ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రులు, ఎంఎల్‌ఎలు, అధికారులు

ప్రధాని పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

మంత్రులు అనిత, సుభాష్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వచ్చే నెల 2న ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వస్తున్న క్రమంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రులు వాసంశెట్టి సుభాష్, బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రధాని సభకు వచ్చే ప్రజలకు చేయాల్సిన ఏర్పాట్లపై సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మంత్రులు కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రధాని సభకు తరలివచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయడం, రవాణా, తాగునీటి సదుపాయం, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణంలో తాము కూడా భాగస్వాములం అవుతామంటూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. దీనిలో భాగంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ నుంచి కూడా పెద్ద ఎత్తున రాజధాని పునఃపనులు ప్రారంభోత్సవానికి ప్రజలు రాబోతున్నారన్నారు. కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు మంచిరోజులు వచ్చాయన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై తిరిగి కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా ప్రధాని మోడీ సహాయ సహాకారాలు అందిస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు మళ్లీ అమరావతి పనుల్ని వేగవంతం చేస్తున్నామన్నారు. రాష్ట్ర నాలు మూలాల నుండి ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలన్నారు. కృష్ణా జిల్లా నుండి లక్ష మంది జనం వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. సభకు వచ్చే ప్రజలకు అన్ని రకాల సదుపాయలు కల్పించేలా అధికారుల్ని సన్నద్ధం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర మారీటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మాజీ మంత్రి పీతల సుజాత, ప్రభుత్వ విప్ (మిగతా 2లో)

కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్‌గా నెట్టెం రఘురామ్

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా మాజీ మంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు నెట్టెం రఘురామ్‌ను ప్రభుత్వం నియమించింది. సోమవారం రాష్ట్రంలో పలు జిల్లాల కేంద్ర సహకార బ్యాంక్‌లకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షునిగా ఉన్న రఘురామ్‌ను జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా నియమించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడుసార్లు 1985-1989, 1989-1994, 1999-2004లో జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యునిగా ఉన్నారు. 1995 నుండి 1999 వరకు చంద్రబాబు మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేశారు. 1960లో జన్మించిన ఆయన ఉమ్మడి కృష్ణాజిల్లాలోని అన్ని ప్రాంతాలపైన పట్టు కలిగి ఉన్నారు. 2020 సెప్టెంబరు 27న టిడిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షునిగా నియమితులయ్యారు.

పర్యాటక కేంద్రంగా ఫిషింగ్ హార్బర్

- రాష్ట్ర మంత్రులు జనార్ధన్‌రెడ్డి, రవీంద్ర
- నిర్మాణ పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న మంత్రులు జనార్ధన్‌రెడ్డి, రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

ఆకాశంతో పోటీపడుతున్న మడ అడవులు నీలి సముద్రంపై హరిత వర్ణ కాంతులతో గంగమ్మ తల్లికి పచ్చని కోక కట్టినట్లుగా ప్రకృతి అందాలతో కనువిందు చేస్తున్న గిలకలదిండి ప్రాంతాన్ని భవిష్యత్తులో ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్‌లతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 2026 నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో రెండోసారి కాల పరిమితి పొడిగించామని చెప్పారు. ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో 422 కోట్ల రూపాయ నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటికే దాదాపు 57 శాతం పనులు పూర్తయ్యాయని, 2026 మార్చి నాటికి ఫిషింగ్ హార్బర్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3,500 కోట్ల రూపాయల నిధులతో తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. పోర్టు నిర్మాణం, ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులపై ఇక నెలనెలా సమీక్షిస్తామన్నారు. చెన్నై ఐఐటీ నుంచి సీ మౌత్ సమస్యపై సాంకేతిక అవగాహన వస్తే పనులు వేగం పుంజుకుంటాయన్నారు. ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎంఎల్‌ఎలు కాగిత కృష్ణప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్‌రాజా, యార్లగడ్డ వెంకటరావు, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, చీఫ్ ఇంజనీర్ జీవీ రాఘవరావు పాల్గొన్నారు.

బందరు కోట రామాలయంలో ప్రత్యేక పూజలు

బందరు కోట కోదండ రామాలయంలో సోమవారం రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రులకు తీర్థ ప్రసాదాలు అందించి, ఆలయ పూజారులు వేద ఆశీర్వచనం అందించి, స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించారు.

మొదటిపేజీ తరువాయి

ప్రధాని పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగేశ్వరరావు, డిఆర్‌డిఎ హరిహరనాథ్, డిపిటిఓ వాణిశ్రీ, ఆర్టీవో శ్రీనివాసరావు, డిఎంహెచ్వో డాక్టర్ శర్మిష్ఠ, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, డిపిఓ అరుణ పాల్గొన్నారు.

లోటుపాట్లు లేకుండా చూడాలి

గన్నవరం: వచ్చే నెల రెండో తేదీన ప్రధానమంత్రి పర్యటనకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ జిఏడి ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్

మీనా అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల ఎడిజే మధుసూదన్ రెడ్డి, ఐజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి గన్నవరం విమానాశ్రయంలో విఐపి విరామశాల, కంటైనర్, హెలికాప్టర్లు దిగే ప్రదేశాలను సోమవారంపరిశీలించారు. అనంతరం భద్రతా ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తదనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విమానాశ్రయ అధికారులు జిల్లా అధికారులతో ఏర్పాట్లపై అక్కడే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు వారికి అప్పగించిన పనులను సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో విమానాశ్రయం డైరెక్టర్ ఎం ఎల్ కె రెడ్డి, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు బాలసుబ్రమణ్యం, హేలా షారోన్, ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికార షాహిద్ బాబు, అగ్నిమాపక అధికారి ఏసురత్నం, ఆర్టిఓ శ్రీనివాసరావు, ప్రోటోకాల్ అధికారి మోహన్‌రావు, డ్వామా పీడీ శివప్రసాద్ పాల్గొన్నారు.

హాకర్లపై ప్రతాపం

ఉన్న చిరు వ్యాపారుల బండ్ల జోలికే పోకపోవడం గమనార్హం. ఉదయం 10 గంటల ఉంచి మధ్యాహ్నం 2 గంటల వరకు లెనిన్ సెంటర్‌లో విఎంసి ఉద్యోగులు పెద్ద ఎత్తున హడావుడి చేసి, బలవంతంగా ట్రాక్టర్లు, వ్యాన్లలో తోపుడుబండ్లను ఎక్కించి వేరే ప్రాంతంలో డంప్ చేశారు. లెనిన్ సెంటర్‌లో దశాబ్దాల తరబడి గోపి అనే హాకర్‌తో పాటు మరికొంత మంది తమ బండ్లను తొలగించకాకండని ఎంత ప్రాధేయపడుతున్నా..కనీసంగా పట్టించుకోకుండా అప్పటికప్పుడే చిరువ్యాపారుల బండ్లను లేపేశారు. దీంతో అనేక మంది చిరు వ్యాపారులు చేసేది లేక విఎంసి అధికారులపై శాపనార్థాలు పెడుతూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సాధారణంగా ఏదేని ట్రాఫిక్‌కు ఇబ్బంది ఉందని భావిస్తే ముందస్తుగా అటువంటి చిరు వ్యాపారులకు ఒక రోజు ముందైనా నోటీసు ఇచ్చి, ప్రత్యమ్నాయ స్థలాన్ని చూపించి, ఆతరువాత అక్కడ నుంచి తొలగించాలని సుప్రీంకోర్డు సైతం చెప్పిన ఆదేశాలకు సంబందించిన నోటీసును చిరు వ్యాపారులు చూపిస్తున్నా...అవన్నీ తమకు సంబంధం లేదని, వెంటనే వెళ్లిపోవాలని, లేనట్లయితే బలవంతంగా తరలించాల్సి వస్తోందని అధికారులు, ఉద్యోగులు హెచ్చరించి, ఆఘమేఘాలమీద తొలగించారు. గత నాలుగైదు నెలల క్రితం లెనిన్ సెంటర్‌లోని చిరు వ్యాపారులకు అధికారల నుంచి ఇదే పరిస్థితి ఎదురయితే హాకర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చిన విషయం అటు నగరపాలక సంస్థ అధికారులకు, పోలీసు అధికారులకు సైతం తెలిసిందే. ఈ నేపధ్యంలోనే గత రెండు వారాల క్రితం యూనియన్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశను కలిసి హాకర్స్‌కు ఎదురవుతున్న ఇబ్బందులు, అధికార పార్టీ దాడులపై స్వయంగా నాయకులు వినతిపత్రం అందజేశారు. గుర్తింపుకార్డులు ఉన్న వారు నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవచ్చునని స్వయంగా జిల్లా కలెక్టర్ కూడా యూనియన్ నేతలతో చెప్పారు. అయినా విఎంసి అధికారులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ హాకర్స్‌ను భయభ్రాంతులకు గురి చేస్తూ , ఇష్టారాజ్యంగా చిరు వ్యాపారాలకు ఉపయోగించే తోపుడు బండ్లను తొలగించడం పట్ల అటు చిరు వ్యాపారులతో పాటు హాకర్స్ యూనియన్ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. సోమవారం అధికారులు చేసిన నిర్వహకాన్ని యూనియన్ నేతలు డి కాశీనాథ్, కె దుర్గారావు, తీవ్రంగా ఖండిస్తున్నారు. చట్ట విరుద్ధంగా హాకర్స్‌పై ప్రతాపం ప్రదర్శిస్తే ఐక్యంగా ఉద్యమించాల్సి వస్తోందని వారు హెచ్చరిస్తున్నారు. లెనిన్ సెంటర్‌తో పాటు బీసెంట్ రోడ్డులో అధికార పార్టీ నేతల ఆగడాలు ఎక్కువయ్యాయని, ఇప్పటికయినా మానుకోవాలని వారు కోరుతున్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది అయితే ప్రత్యామ్నాయ స్థలాలు చూపించి, గుర్తింపుకార్డులు, లోను సదుపాయం కల్పించి, హాకర్స్ జీవనోపాధికి ఇబ్బంది లేని రీతిలో అధికారులు చర్యలు తీసుకోవాలని యూనియన్ నేతలు కోరుతున్నారు.

వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు అవరోధాలను అధిగమించి.. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. సోమవారం పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో శాసనసభ్యులు బోండా మహేశ్వరరావు, అధికారులు, కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని ఉపకరణాలు పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన 173 మంది లబ్ధిదారులకు రూ. 18.70 లక్షల విలువైన 273 పరికరాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రైసైకిళ్లు, బ్రెయిలీ కిట్లు, క్రచ్ ఎల్బోలు, టీఎల్‌ఎం కిట్లు, వీల్ ఛెయిర్లు, వాకింగ్ స్టిక్‌లు, రోలటార్లు వంటివి అందజేయడం జరిగిందన్నారు. ఈ ఉపకరణాలు ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని.. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపుతోందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని కెరీర్ పరంగా ఉన్నత అవకాశాలను చేజిక్కించుకోవాలన్నారు. రానున్న రోజుల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటోందని, ప్రభుత్వ సదుపాయాలు, సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భవిష్యత్తులోనూ విభిన్న ప్రతిభావంతులకు ఇదేవిధమైన సహాయం అందుతుందని, సదరం సర్టిఫికెట్లతో కొత్త పెన్షన్లు కూడా అందించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు రూ. 6 వేల పెన్షన్ అందుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతుల

ఉపకరణాలు అందజేస్తున్న కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

సమగ్రాభివద్ధిలో ఎన్‌జీవోలు కూడా భాగస్వాములవుతున్నాయన్నారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే ఉపకరణాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో యూవీ సుబ్బారావు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, సమగ్ర శిక్ష అధికారి ఎల్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.2 కోట్లతో పాయకాపురం చెరువు అభివృద్ధి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: రెండు కోట్ల రూపాయల నిధులతో పాయకాపురం చెరువు పనులు అభివృద్ధి చేస్తున్నామని విజయవాడ నగర

పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా పాయకాపురం చెరువు, అజిత్ సింగ్ నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియం, కండ్రిక ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెండు కోట్ల రూపాయల అమత్ నిధులతో, పైకాపురం చెరువుల అభివృద్ధి చేస్తున్నామని, ఆహ్లాదకరమైన వాతావరణన్ని కల్పించడమే కాకుండా కాలుష్యం తగ్గించే విధంగా మొక్కలు ఉండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్‌లో గల మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాకింగ్ ట్రాక్, జిమ్ ఎక్విప్మెంట్, మొరుగుదొడ్ల అభివద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి కండ్రికలో అమత ఇన్సెంటివ్ నిధులలో భాగంగా జరుగుతున్న డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జాయింట్ డైరెక్టర్ అమత డాక్టర్ లత, సూపరిండెంట్ ఇంజనీర్లు పి. సత్యకుమారి, పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పార్క్స్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

78 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్‌లో డిసిపి ఉదయారాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 78 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడారు. దివ్యాంగులు, వద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు.అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని డిసిపి ఆదేశించారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: స్పష్టమైన సమాచారంతో పునరావృతం కాకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్‌ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి క్రింది స్థాయి అధికారులు సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని అర్జీలు పునరావృతం కాకుండా సమస్యలను పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పని చేసి ప్రభుత్వ లక్ష్యం నేరవేర్చాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్‌ఎస్) కార్యక్రమం పై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారన్నారు. సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు ఎండ వేడిమిని సైతం లెక్కచేయక సుదీర ప్రాంతాల నుండి తరలి వచ్చి సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తున్నారన్నారు.

ఎంబివికెలో స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడ

నగరంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణా తరగతలు నిర్వహిస్తున్నట్లు ఎంబివికె బాధ్యులు టి.క్రాంతికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 నుండి మే 28వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9:30 గంటల వరకు జరిగే ఈ శిక్షణా తరగతులను రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం రత్నకమల్ బాబు (ఎంఎస్‌సి, ఎంఎ, బిఇడి) బోధిస్తారని తెలిపారు. ప్రొజెక్టర్, స్క్రీన్ ద్వారా అధునాతన పద్ధతుల్లో ఇంగ్లీషును నేర్పడం, సంభాషించడంలో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఆసక్తి కలవారు తమ పేర్లను 93985 26793, 94900 98408 సెల్ నెంబర్లకు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. గత మూడేళ్లుగా ఎంబివికె ఆధ్వర్యాన వేసవిలో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, AT :: SANGAREDDY
O.S NO. 454 OF 2022

Between:
Paride Lalitha & others
...Petitioners/Plaintiffs
AND
Palle Kistaiah & others
...Respondents / Defendants

To
1. Nallagatia Swamydas S/o. N. Bhushanam, R/o. Kranthi Nilayam, Kokilampadu Road, Thiruvar, Krishana Dist.
2. Gagan Reddy S/o. PVN Vidvakar Reddy, R/o. Dhanalakshmipura, Gullapalem post, Nellore, A.P.
3. Kasunuri Nagul Meera S/o. K. Roshaiah, R/o.H.No.14-13-12/3, Hanumanpet, Vijayawada, Krishna Dist.
4. Dastagiri Kasunuri S/o. .K.Roshaiah, R/o.H.No.14-13-12, Kutumbarao street, Hanumanpet, Vijayawada, Krishna Dist.
5. Kasunuri Sardar Moulali S/o. Kasu nuri Nagul Meera, R/o.H. No.4-42-64/4,Gulam Mohiuddin nagar, Chuttugunta, Vijayawada, Krishna Dist.

... Respondents / Defendants No. 15, 16, 19, 21, 24

NOTICE

Take notice that Petitioners/ plaintiffs filed the above suit for partition and separate against the respondents/defendants before the said Hon'ble I Addl. Junior civil Judge at Sangareddy in O.S. No. 454 of 2022 and also filed an I.A.No. 205 of 2022 in O.S.No.454/2022 the case is posted on: 09-05-2025 for your appearance before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
KHAJA ARSHADUDDIN
Advocate
Sangareddy.
Cell:9390049627

CHANGE OF NAME

I, **CHEBROLU SHYAM SRI KRISHNA YASASWY** (Old Name), S/o. **Srinivas** resident of (Old Address) Door No.15-114, SVS Nagar, Mylavaram Mandal, NTR District, A.P., Pin-521230. Cell: 9885183208. I have changed my name **CHEBROLU SYAM SRI KRISHNA YASASWY** (New Name), S/o. **Srinivas**, Door No.15-76, Bandhagar Colony, Mylavaram, NTR District, A.P.-521230, PH. 9885183208.

దేచుపాలెం గ్రామపంచాయతీ

ది26.04.2025

ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం దేచుపాలెం గ్రామపంచాయతీ పరిధి లో కాంట్రాక్టు లేబర్,పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు01-04-2025, నుండి31-03-2026 వరకు షీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. 30-04 -2025 తేదీన ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని షీల్డ్ సెటెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం మూడు గంటలకు హాజరై టెండర్లు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాలు కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పని చేయు వేళ యందు పంచాయతీ కార్యదర్శినీ అడిగి తెలుసుకోగలరు.

కాలపరిమితి 1-4-2025 నుండి 31-3-2026 వరకు

వ.నెం.	పని వివరాలు	కావల్సిన వ్యక్తులు	డిపాజిట్
1.	పారిశుధ్య నిర్వహణకు స్వీపర్లు	1 (ఒకరు)	రూ. 1000
2,	మంచినీటి సరఫరా నిర్వహణకు	1 (ఒకరు)	రూ. 1000
3.	వీధి దీపాల నిర్వహణకు అండ్ ఎలక్ట్రీషియన్	1 (ఒకరు)	రూ. 1000

గమనిక: గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును,
పంచాయతీ నిధుల నిల్వను బట్టి పేమెంట్ చేయబడును.
టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి అధికారం కలదు.

సం॥ బోల్లం నారాయణ ప్రసాద్
గ్రామ సర్పంచి, దేచుపాలెం
గ్రామ పంచాయతీ దేచుపాలెం

సం॥ ఎస్.కె జుబేదా బేగం.
గ్రామపంచాయతీ కార్యదర్శి,దేచుపాలెం
వత్సవాయి మండలం ఎన్టీఆర్ జిల్లా .

విద్యార్థులను సత్కరిస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

ఏ రంగాన్ని ఎన్నుకున్నా ఉన్నతంగా ఎదగాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగాన్ని ఎన్నుకున్న ఉన్నతంగా ఎదగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. సోమవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో నియోజకవర్గంలో టెన్త్, ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన 26 మంది మెరిట్ విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఇదే దీక్షతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ప్రిన్సిపాల్ వీర రవికుమార్, ఎంఈఓ లు అన్నపురెడ్డి పిచ్చయ్య, టివిఎం రామదాసు, హెచ్ఎంలు విశ్వనాథపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు

ఇలపర్రులో ఉపాధి పరిరక్షణ యాత్ర

ప్రజాశక్తి -నందివాడ : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి పరిరక్షణ యాత్రలో భాగంగా నందివాడ మండలం ఇలపర్రు శివారు లక్ష్మీనరసింహ పురం గ్రామంలో ఉపాధి సమస్యలపై నాయకులు పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. సిఐటియు నాయకులు ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి నిధుల్లో కోత విధిస్తుందని, ఉపాధి కూలీలంతా ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.పవన్, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి అనితకు స్వాగతం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఫిషింగ్ హార్బర్, పోర్టు పనుల పరిశీలనార్థం సోమవారం మచిలీపట్నానికి విచ్చేసిన రాష్ట్ర రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనితని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

మద్యం షాపు తొలగించాలని హోంమంత్రికి వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపును తీసివేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామ ప్రజలు సోమవారం హోం మంత్రి వంగలపూడి అనిత కష్ణా జిల్లా కలక్టరేట్‌లో కలసి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన వైన్ షాపు వల్ల ఇబ్బందులు పడుతున్నా మన్నారు. అలాగే వైన్ షాపు చుట్టూ సీసీ కెమెరాలు పెట్టడం వల్ల తాము ఇళ్లలో అసౌకర్యానికి గురవుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వైన్ షాప్ యాజమాన్యం అర్ధరాత్రి వరకు అమ్మకాలు చేపట్టటం, తాగి స్థానిక మహిళలను ఇబ్బందులు పెడుతున్నారని ఎక్సైజ్ పోలీసులు కు రెండు నెలల నుండి చెప్పిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. అలాగేమీకోసంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని వాపోయారు. ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన అనిత కలెక్టర్‌కి చెప్పి భరోసా ఇచ్చారు.

ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం చేయాలి : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మీకోసం కార్యక్రమం లో సమస్యను ఫిర్యాదు చేయడానికి వచ్చే ఫిర్యాదు దారుని పట్ల ప్రతి పోలీస్ అధికారి సహానుభూతి ప్రదర్శిస్తూ, ఆ ఫిర్యాదును ఏ విధంగా పరిష్కరించాలి అని ఆలోచిస్తే ప్రతి ఫిర్యాదారునికి న్యాయం అందించగలమని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ స్పందన సమావేశ హాలు సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారుల వద్ద నుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీకోసం ద్వారా వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి పరిష్కారం అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి కృషి చేయాలని తెలిపారు. ఫిర్యాదు దారుని యొక్క ప్రతి సమస్యను విని, ఆ ఫిర్యాదు పట్ల సానుకూలంగా స్పందించినట్లైతే సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. మొత్తం 32 ఫిర్యాదులు అందాయని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

సమస్యలు వింటున్న ఎస్‌పి గంగాధరరావు

చెట్లు నరికివేతపై ఫిర్యాదు

ప్రజాశక్తి మొవ్వ :మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వం కోరుతుంటేమొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో అధికార పార్టీకి చెందిన కొంతమంది చెరువుకట్ట వద్ద వృక్షాలను నరికి అమ్మి సొమ్ము చేసుకుం టున్నారు. దీనిపై గ్రామానికి చెందిన కొందరు పంచాయతీ జూనియర్ అసిస్టెంట్‌తో కలిసి సోమవారం మొవ్వ ఎంపీడీవో జే విమాదేవికి దీనిపై లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేసి తగుచర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గొంతుపులిరాము, అతని కుమారుడు సురేష్,షరీఫ్.లు కలసి నరికి చెట్లని ఈనెల 23వ తారీకు అమ్ముకునే ట్రాక్టర్ల ద్వారా తరలించారని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందజేసిన వారిలో సర్పంచ్ కొమరగిరి అంజలి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు డొక్కు వెంకటేశ్వరరావు, గ్రామస్తులు ఉన్నారు.

ఎస్ఐ ప్రసాదరావు సేవలు అభినందనీయం : డిఎస్‌పి

ప్రజాశక్తి - గుడివాడ : పోలీసుశాఖలో వివిధ హోదాల్లో నాలుగు దశాబ్దాలపాటు ఉత్తమ సేవలు అందించి ఎందరో అధికారుల మన్ననలు అందుకుని గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐగా గుడివాడ ప్రసాదరావు అందించిన సేవలు డిపార్ట్మెంట్లోని యువకులు ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకో వాలని గుడివాడ డిఎస్పీ ధీరజ్ వినీల్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో రెండురోజుల్లో పదవీవిరమణ కాబోతున్న ప్రసాదరావును డిఎస్పీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్కార గ్రహీత ప్రసాదరావు మాట్లా డుతూ పోలీసుశాఖలో క్షేత్రస్థాయిలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి ఎస్ఐగా పదవీ విరమణ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంద న్నారు. సిఐలు కొండపల్లి శ్రీనివాస్, నాగప్రసాద్, సోమేశ్వరరావు, ఎస్ ఐలు గౌతమ్, శేషుబాబు, చంటిబాబు, సత్యనారాయణ,పాల్గొన్నారు.

ప్రసాదరావును సత్కరిస్తున్న దృశ్యం

రఘురామ కృష్ణంరాజు వెంటనే క్షమాపణ చెప్పాలి

- సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఉండి నియోజకవర్గం పాలకోడేరులో ఇళ్లు కూల్చివేత ఘటనలో బాధితుల పక్షాన మాట్లాడిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘు రామ కష్ణంరాజు క్షమాపణ చెప్పాలని సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు డిమాండ్ చేశారు. కూలదోసిన ఇళ్లను తిరిగి నిర్మించాలని, వి.శ్రీనివాసరావుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను దుర్మార్గంగా బుల్డోజర్లతో కూల్చడమే కాకుండా దీనిని ప్రశ్నించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శిపై నోరు పారేసుకోవడం ఆయన కుసంస్కారానికి నిదర్శనమని పేర్కొన్నారు. రఘురామ కష్ణంరాజు వైఖరిని ప్రజాతంత్ర వాదులంతా ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యలు పరిష్కరించాలని పిటిడి ఉద్యోగుల రిలే దీక్ష

ప్రజాశక్తి-ఉయ్యూరు : దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేర సోమవారం ఉయ్యూరు ఆర్టీసీ డిపోలో పిటీడీ ఉద్యోగులు రిలేదీక్ష చేపట్టారు. అసోసియేషన్ డిపో కార్యదర్శి పీఎం కష్ణ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగుల భద్రతా సర్కులర్ 1/2019 వెంటనే అమలు చే యాలని, అక్రమ సస్పెన్షన్లు, తొలగింపులు వెంటనే ఆపాలని, గత నాలుగు సంవత్సరా లుగా ఆగిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని, గ్యారేజ్ ఉద్యోగుల సమస్యలు, మహి ళా ఉద్యోగులకు ప్రభుత్వ జీఓ ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయ డంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. డిపో కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ పిచ్చయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ పాండవులు, కమిటీ సభ్యుడు ఎల్ఎస్ రావు, క్రియాశీలక సభ్యులు జి సుబ్బారావు. ఏ రాజేష్ కుమార్, ఎస్ సారథి దీక్షలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు అరుణోదయ, జయలక్ష్మి, అన్నామణి, శివ ప్రసాద్ తదితరులు దీక్షలో ఉన్నవారికి సంఘీభావం తెలిపారు.

ఆర్ఎంపిలకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని 28 మంది ఆర్ఎంపీలకు తాసిల్దార్ కుసుమకుమారి సోమవారం సర్టిఫికెట్లను అందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు గతంలో ఆర్ఎంపీలకు ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇచ్చారు. ఆ శిక్షణ తాలూకు సర్టిఫికెట్లు కుసుమ కుమారి చేతుల మీదుగా 28 మంది ఆర్ఎంపీలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీడబ్ల్యూఏ ఉయ్యూరు డివిజన్ అధ్యక్షులు తమ్మన ఉమామహేశ్వరరావు, కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జంకి బ్రహ్మేశ్వర రావు పాల్గొన్నారు.

5న ఉపాధి కార్మికుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-మొవ్వ : ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై మే 5వ తేదీన మండల కేంద్రాల్లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శీలం నారాయణరావు తెలిపారు. మండల పరిధిలోని అయ్యంకి గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికుల సమస్యలను ఆయన అడిగి తెలుసు కున్నారు. పనిచేస్తున్న ప్రదేశంలో కార్మికులకు మౌలిక సదుపా యాలు కల్పించాలని, కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పని దినాలు కల్పించాలని, అదనపు పనులు గుర్తించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం స్థానిక నాయకులు సుబ్ర హ్మణ్యం ,కర్ర కోటేశ్వరరావు, సామ్రాజ్యం , నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న శీలం నారాయణరావు

తాగునీటి కోసం మహిళల ధర్నా

ప్రజాశక్తి-మొవ్వ : తాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,రెండు కిలోమీటర్లు వెళ్లి తాగునీరు తీసుకుని రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని తాగునీరు అందించాలని కోరుతూ మొవ్వ మండలం కాజా గ్రామంలో 1, 9, 10 వార్డు ప్రజలు సోమవారం సచివాలయం వద్ద ఖాళీ మంచినీటి బిందెలతో ధర్నా నిర్వహించారు. అనంతరం సచివాలయ టెక్నికల్ అసిస్టెంట్ కి సంతకాలతో కూడిన వినతి పత్రం అంద చేశారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఐలూరు నుంచి వచ్చే తాగునీరు తమ వార్డు పైప్ లైన్ ఏర్పాటుచేసి అందరికీ తాగునీరు అందేలా కృషి చేయాలని, వేసవి కాలం కనుక ట్యాంకర్ల ద్వారా అయినా మంచినీరు సప్లై చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు, కాజ శాఖ కార్యదర్శి కొడాలి కరుణాకర్ రావు, పార్టీ సభ్యులు జానుబాబు,స్థానిక మహిళలు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి గూడూరు : గూడూరు మండలంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కూటమి నాయకులు సోమవారం ప్రారంభించారు. గూడూరు గ్రామం హైస్కూల్ గ్రౌండ్లో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంటును డిసి చైర్మన్ పోతన స్వామి, మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాసరి ఉమా సాయిరాం, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పోతన స్వామి మాట్లా డుతూ జనసేన పార్టీ తరపున మొదటి బహు మతి 20,000వేల రూపాయలు, వాడపల్లి బ్రదర్స్ తరపున రెండో బహుమతి 15 వేల రూపాయలు, పులివర్తి బ్రదర్స్ తరపున మూడో బహుమతి పదివేలు, దాసరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం దాసరి హనుమ నాలుగో బహుమతి ఐదువేలు విజేతలకు అందిస్తామన్నారు.

కమిషనర్‌కు వినతపిత్రం అందజేస్తున్న సత్యబాబు

అర్హులకు పెన్షన్ మంజూరు చేయకుంటే ఉద్యమం: సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరంలోని అర్హులైన ప్రతి లబ్దారునికి వెంటనే వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ తదితర సంక్షేమ సామాజిక పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ పెన్షన్ సాధన సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) వద్ద నిరసన తెలిపారు. అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ వైఖరి నశించాలని, అధికారులు పరిశీలించి, సత్వరమే పెన్షన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలంటూ నిరసన కారులు నినాదాలు చేశారు. కార్యక్రమానుద్దేశించి సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, మాజీ ఫ్లోర్‌లీడర్, ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ అర్హులయి ప్రతి ఒక్కరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వృద్ధాప్య ,వితంతు, ఒంటరి మహిళ, వికలాంగు సామాజిక సంక్షేమ పెన్షన్లు వెంటనే మంజూరు చేయని పక్షంలో ప్రతి సచివాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో అర్హులతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అతి కొద్ది మందికి పెన్షన్లు మంజూరు చేయడమే కాకుండా అర్హులందరికీ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ సాధన సంక్షేమ కమిటీ కన్వీనర్ సిహెచ్.దుర్గారావు. అధ్యక్షులు ఇ.కోటేశ్వరమ్మ. కార్యదర్శి వీర్రాజు, బి.నారాయణ, కుమారి, పార్వతి తదితరులు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమం అనంతరం నగర కమిషనర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు.

వైసిపి జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షునికి సత్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో సోమవారం ఇటీవల కాలంలో నూతనంగా నియమితులైన జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి మొట్టమొదటిసారిగా జగ్గయ్యపేట నియోజకవర్గం కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఆయనను వైసిపి ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, జిల్లా కార్యదర్శి రూప్లా నాయక్, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రంగు హుస్సేన్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు బైరబోయిన బాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు

ప్రజాశక్తి జగ్గయ్యపేట: ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం స్థాపించబడి 60 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా రెండు రోజులపాటు వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ ఎస్.కృష్ణంరాజు తెలిపారు. సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. 29, 30వ తేదీలలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లామ్ ఫామ్ లో వ్యవసాయ సదస్సు, సాంకేతిక ప్రదర్శన నిర్వహించబడతాయన్నారు. ఈ ప్రదర్శనలో ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని రైతులకు చేరువయ్యేలా ప్రదర్శిస్తారు. జిల్లా రైతు సోదరులు పాల్గొని పాలు నూతన అంశాలను తెలుసుకోవచ్చని సూచించారు. కె.వి.కె నుండి ఉదయం 6 గంటలకు బస్సులు బయలు దేరుతాయని కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రంథాలయాల్లో వేసవి తరగతులు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ గ్రంథాలయంలో సోమవారం సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నందిగామ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, మనబోతు శ్రీరామ ఎన్టీఆర్ అభిమాన సంఘాల అధ్యక్షులు సాంబశివరావు, స్టార్ వాసవి క్లబ్ కార్యదర్శి పులిపాటి వెంకటేశ్వరరావు, సముద్రాల ఈశ్వరయ్య, నగరికంటి వెంకటేశ్వరరావు, కామ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : తిరువూరు ప్రథమశ్రేణి గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించనున్న ఉచిత వేసవి శిక్షణ తరగతులను నగర పంచాయతీ కమిషనర్ జి.లోవరాజు, ఎంఇఒ శ్యాంసుందర్ సోమవారం ప్రారంభించి గ్రంథాలయ రూపకర్త అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సెయింట్ ఆన్స్ స్కూల్ చిత్రలేఖనం ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, కళాకారులు వాణీ రంగారావు, విద్యార్థులకు బొమ్మలు ఎలా వేయాలో నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.ఇంటర్నెట్‌లో మనకు విరివిగా సమాచారం లభిస్తున్నప్పటికీ, శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండి వాటిలో మనకు ఉపయోగపడే అంశాలను శాస్త్రీయంగా నేర్చుకోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ వల్లభనేని రవీంద్ర తెలిపారు. తిరువూరు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను, నాయకత్వ లక్షణాలను మెరుగు పర్చుకోవడానికి ఇటువంటి శిక్షణా శిబిరాలు దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్, నాయకులు ఎం.హరికృష్ణ, ఎం.రాంప్రదీప్, కె.పాపారావు, డి.సుదర్శన్, విజ్ఞాన కేంద్రం బాధ్యులు ఎస్.నాగేశ్వరరెడ్డి, ఎం.నాగేంద్ర ప్రసాద్, బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : పట్టణంలోని ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో సోమవారం నుండి వేసవికాల శిక్షణా తరగతులను జగ్గయ్యపేట ఎంఎల్ఎ రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం రాజగోపాల్ మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని సంపాదించి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని గ్రంథాలయంలో జరిగే ఈ వేసవికాల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని ఎన్నో కొత్త విషయాలను నేర్చుకుని విద్యార్థులు మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు గణితం, ఆంగ్ల తరగతులు బోధించారు. ప్రముఖ కవి, రచయిత దోసపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో 10వవార్డు కౌన్సిలర్ రామలక్ష్మి, కౌన్సిలర్ పేరం సైదేశ్వరావు, నాయకులు రామకృష్ణ, బుజ్జిబాబు, సుభాష్, శ్రీనివాసరావు, పుల్లారావు, ఉపాధ్యాయులు టి.వినోద్, టి.ప్రసాద్ బాబు, గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ, శ్యామల, సత్యవతి, రాము, బిడిసిలు నాగ మల్లిక, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

మైలవరం : వేసవి సెలవుల్లో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాఖ గ్రంథాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు కోయసుధా అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ఎన్నో పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు ఉన్నాయని వేసవిలో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు కథల పుస్తకాలు చదివించటం, చెప్పించడం, ఆటలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్విఆర్ సిఇ కళాశాల మేనేజర్ కెవి.సాంబశివరావు, ప్రభుత్వ పాఠశాల టీచర్ సురేష్ బాబు, టి.వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలంలోని కొనకంచి గ్రామంలో గ్రంథాలయాల్లో ఈనెల 28వ తేదీ నుంచి జూన్ ఆరో తేదీ వరకు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించినట్లు కొనకంచి గ్రంథాలయ అధికారి అల్లూరి రామచంద్రుడు తెలిపారు. శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష, కథలు చదివించడం, డ్రాయింగ్, క్రాఫ్ట్ వర్క్, డాన్స్, యోగ, ఆటపాటలు, నేర్పిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను గ్రంథాలయాలకు పంపించాలని కోరారు. వేసవి విజ్ఞాన తరగతులు గ్రామ సర్పంచి గోనెల దేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. **ఇబ్రహీంపట్నం :** వేసవి విజ్ఞాన శిబిరం కొండపల్లి పట్టణ శాఖ గ్రంథాలయంలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు విజ్ఞానాభివృద్ధిలో కీలకపాత్ర వహించేది గ్రంథాలయాలు అన్నారు. వేసవి సందర్భంగా విద్యార్థులకు వినోదంతో పాటు విజ్ఞానం పెంపొందించడానికి వేసవి శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కొండపల్లిలోని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారి డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విజ్ఞాన శిబిరాన్ని ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో కథలు వినటం, పుస్తక పఠనం పుస్తక సమీక్షలు చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వంటి సజనాత్మక కార్యక్రమాలు ప్రతిరోజు ఉదయం 8 నుండి 11 గంటల వరకు విద్యార్థులకు నిర్వహిస్తారని తెలిపారు.

నందిగామలో సమ్మర్ క్యాంపు

మైలవరంలో...

వత్సవాయిలో...

తిరువూరులో...

ఇబ్రహీంపట్నంలో...

వికసించిన విద్యా కుసుమం పూజిత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పేదరికం చదువుకు అడ్డం కాదని దాతల సహకారం అందిస్తే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని నిరూపించింది మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన కూచిపూడి పుజిత. తన తండ్రి కూచిపూడి సుధాకర్ ఆటో నడుపుతూ తన ఇద్దరు ఆడ పిల్లలను చదివిస్తున్నాడు. తన పెద్ద కుమార్తె సైతం ప్రస్తుతం నాగార్జున యూనివర్సిటీలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతుంది. తన చిన్న కుమార్తె పుజిత పదో తరగతి జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదివి 578 మార్కులు సాధించింది. అనంతరం పట్టణంలోని జెఆర్‌సి కళాశాలలో 2024 - 25 సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఎంపిసి చదివింది. ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 1000 మార్కులు గానూ 983 మార్కులు సాధించి జగ్గయ్యపేట పట్టణ 3వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా ఈ నెల 15న ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ పూజితను, తన తల్లిదండ్రులు సుధాకర్, నర్సుబాయిని సత్కరించారు. కూచిపూడి పుజితను తన తండ్రి సుధాకర్ స్నేహితుడైన జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఆర్వేపల్లి శ్రీనివాసరావు ప్రస్తుతం చిత్తూరులో ఉంటూ పూజిత ఇంటర్మీడియట్‌కు అయ్యే ఖర్చు అంతా పెట్టి చదివించాడు. తన తండ్రి ప్రోత్సాహం, దాత ఆర్థిక చేయూతను అందిపుచ్చుకొని కష్టపడి చదివి ఇంటర్మీడియట్‌లో మంచి ర్యాంకు సాధించింది. తన కుమార్తె చదువుకు ఆర్థిక చేయూతనిచ్చిన శ్రీనివాసరావుకు, జెఆర్‌సి యాజమాన్యం, కళాశాల అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థిని తల్లిదండ్రులను సన్మానిస్తున్న ఎంఎల్‌ఎ, తదితరులు

బాడీ బిల్డింగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో జగ్గయ్యపేట కోటి జిమ్ (మిస్టర్ కోటీస్ క్లాసిక్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలను స్థానిక ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, చిన్నబాబు ప్రారంభించారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం జయరాం, కౌన్సిలర్స్ సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, పోటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

లారీలోని వస్తువులు అపహరణ

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు పాత సినిమా హాల్ సెంటర్‌లో నిలిపి ఉన్న ఓ లారీ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు రూ.50 వేల విలువగల వస్తువులను అపహరించిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. టిడిపి ప్రముఖ వ్యక్తివి రెండు లారీలు పాత సినిమాలు సెంటర్లో నిలిపి ఉంచారు. ఆ రెండు లారీల్లోని ఒక లారీకి సంబంధించిన బ్యాటరీలను పలు విలువైన వస్తువులను కొందరు చోరీ చేశారు. ఈ సంఘటన జరిగిన రోజునే నందిగామకు చెందిన ఒక మహిళ వత్సవాయి నుండి నందిగామకు స్కూటీపై వెళ్తుండగా ముండ్లపాడు పెట్రోల్ బంకు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలోని బంగారం గొలుసును లాక్కొని పారిపోయారు. ఈ విషయంపై పెనుగంచిప్రోలు ఎస్ఐ ఎమ్మెస్‌కె అర్జున్ వివరణ కోరగా ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు తెలిపారు.

12న కౌలు రైతుల సమస్యలపై ధర్నా

మాట్లాడుతున్న పంచకర్ల రంగారావు

ప్రజాశక్తి-గన్నవరం : కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వచ్చే నెల 12న జిల్లాలోని అన్ని రెవెన్యూ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తున్నట్లు ఏపీ కౌలు దార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు తెలిపారు. స్థానిక సంఘు కార్యాలయంలో కౌలుదారుల మండల స్థాయి విస్తత సమావేశం సోమవారం జరిగింది. రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం మాటల్లో తప్ప చేతల్లో కౌలుదారుల, వ్యవసాయ కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. భూమి మీద వ్యవసాయం చేసేవారు రైతు అని, ప్రస్తుతం భూమి పై పని చేస్తున్న వారిలో 90 శాతం మంది కౌలుదారులేనని చెప్పారు. అలాంటి కౌలుదారుల ప్రధానమైన సమస్యలు పరిష్కరించడానికి ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదని మండి పడ్డారు. కనీసం అందరికీ కౌలు కార్డులు ఇవ్వడం లేదని, దీంతో పండించిన పంటను అమ్ముకోలేక, వరదల వల్ల పంట పోతే నష్టపరిహారం పొందలేని దుస్థితిలో కౌలుదారులు ఉన్నారని చెప్పారు. రైతు సంతకం తో సంబంధం లేకుండా కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పండించిన ధాన్యం, మినుము పంటలను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.ఏపీ కౌలుదారుల సంఘం జిల్లా అధ్యక్షులు టివి లక్ష్మణ స్వామి మాట్లాడుతూ కౌలు గుర్తింపు కార్డు సాధన కోసం అందరూ పని చేయాలన్నారు. ఈ సమావేశంలో కౌలుదారుల సంఘం నాయకులు కైలే ఏసుదాసు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లం పల్లి అంజనేయులు, రైతు సంఘం నాయకులు సాంబశివరావు పాల్గొన్నారు.

నీటి తొట్టిలను ప్రారంభిస్తున్న బుద్ధప్రసాద్

నీటి తొట్టెలు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : వేసవి తీవ్రత దష్ట్యా తీర గ్రామాల్లో మూగజీవాల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెల నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే మండలి పెద్ద ప్రసాద్ తెలిపారు. సోమవారం అవనిగడ్డ మండల పరిధిలోని పులిగడ్డ లో పల్లె పండుగ కార్యక్రమం 2025-26 కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ 38 లక్షల 450 రూపాయలతో నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెను ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ ఐదు లక్షల 38వేల 300 తో 14 నీటి తొట్టెలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక అసిస్టెంట్ డైరెక్టర్ సాంబశివరావు, గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ విచ్చేశ్వరరావు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు పాల్గొన్నారు

గ్రీవెన్స్ సెల్ కార్యదర్శిగా దేశిరెడ్డి

రామ్మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని నందివాడ మండల వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు దేశిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నిరంతరం పార్టీ కోసం శ్రమించానని, తన మీద నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), దుక్కుపాటి భూషణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా సెక్రెటరీ కందుల నాగరాజు, మండల ఎంపీపీ పెయ్యల ఆదాం, కొండపల్లి కుమార్ రెడ్డి, రంగారెడ్డి, తోట నాగరాజు పాల్గొన్నారు.

చదువుతో ఉన్నత స్థానాలకు చేరొచ్చు : ఎంఎల్ఎ

విద్యార్థులను అభినందిస్తున్న ఎంఎల్ఎ యార్లగడ్డ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : కేవలం చదువుకోవడం ద్వారానే వ్యక్తిగ తంగా ఉన్నత స్థానాలకు చేరుకోవడంతోపాటు సామాజికం గానూ తగిన గుర్తింపు తెచ్చుకోవచ్చని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఉద్బోధించారు.హనుమాన్ జంక్షన్లోని శ్రీ చైతన్య పాఠశాలలో 2024 - 25 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన కె. చరణ్ (ప్రథమ స్థానం),జి. రామ్ చరణ్ (ద్వితీయ స్థానం)లో, డి.ధీరజ్ కుమార్, టి.పూజ లు (తతీయ స్థానం)లో నిలిచారు. ఈ మేరకు విద్యార్థులు ఉపాధ్యాయులు విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యార్లగడ్డను కలవగా విద్యార్థులను అభినందించిన అయన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఎ.జీ ఎం. పార్థసారథి, రీజనల్ ఇంచార్జ్ సి.హెచ్.ఉదయ భాస్కర్, ఏలూరు జోనల్ అకడమిక్ కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, డీన్ మౌలాలి పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం గ్రామం చెంచుల కాలనీలో సోమవారం డ్రైనేజి పూడిక తీసి, పక్కా డ్రైన్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య-నాగేశ్వరరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య మాట్లాడుతూ పక్కా డ్రైనేజీ నిర్మాణానికి పంచాయతీ నిధుల ద్వారా డ్రైన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వార్డు మెంబర్లు మీసాల శ్రీనివాసరావు, లక్కా ప్రసాద్, ఎంపీటీసీ రంగారావు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్టణానికి చెందిన ఒక పేద విద్యార్థినికి రూ.28,500 ఆర్థిక సాయం చేశారు. స్థానిక భాస్కరపురం ప్రాంతానికి చెందిన నాంపల్లి విజయ్ కుమార్,వాహిని దంపతుల కుమార్తె మహాలక్ష్మి ఇటీవల వెలువడిన రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 950 అత్యుత్తమ మార్కులు సాధించింది. సిఎ (చార్టెడ్ అకౌంటెంట్) చదవాలనే తన కలను నిజం చేసుకొనుటకు గాను ఆర్థిక సాయం చేసే దాతల కోసం ఎదురుచూస్తూ మైత్రీ ఫౌండేషన్ సభ్యులు చదలవాడ దివాకర్ (ప్రస్తుతం కెనడా లో ఉంటారు) ని సంప్రదించగా, వారు వెంటనే స్పందించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె. వేణుకుమార్, అధ్యక్షులు వరప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ రిలాక్స్ ప్రసాద్, సెక్రెటరీ రాధా కష్ణ పాల్గొన్నారు.

మినుము రైతులను ఆదుకోవాలని ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం : రైతులు, కౌలు దార్లు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, మినుము క్వింటాకు 9000 ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాలు కౌలు రైతుల ఆధ్వర్యంలో గన్నవరం లో సోమవారం ర్యాలీ నిర్వహించి గాంధీ బొమ్మ సెంటర్లో ఆందోళన జరిపారు ఈ సభలో కౌలు రైతుల సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.వీ లక్ష్మణస్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని తమ విధానాలతో పూర్తిగా నీరు కార్చిందని కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే పండగ చేస్తామని ప్రగాలు ప్రగల్భాలు పలికి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని ఈరోజుకి అమలు జరగకపోవడం శోచనీయమని అన్నారు. ఈ సభకు కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి ఏసుదాసు అధ్యక్షత వహించగా, రైతు సంఘం మండల కార్యదర్శి సూరగని సాంబశివరావు సంఘ సభ్యులు బుల్లిబాబు, తిరువీధి సుబ్బారావు, శ్రీనివాసరావు, కష్ణ, వేల్పుల జోజి పాల్గొన్నారు.

కెయులో పరీక్షా కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విద్యాలయ పరీక్ష విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీటెక్ కోర్సు నాల్గవ,ఆరవ సెమిస్టర్ పరీక్షలను సోమవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె రాంజీ, పరీక్షల నియంత్రణాధికారి డా.పి. వీర బ్రహ్మాచారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయా కళాశాలలు నిభందనలు సంతృప్తిగా పాటించడంపై ఆయా కళాశాలల ప్రధాన ఆచార్యులను ఆయన ప్రశంసించారు. సుమారు 98 శాతంకు పైగా విద్యార్థులు పరీక్షలకు హాజరు అయినట్లు తెలిపారు. ఆకస్మిక తనిఖీ బృందాలు కూడా వివిధ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని తెలిపారు.

కూచిపూడి కళాపీఠంలో రాత పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళా పీఠం కూచిపూడిలో సోమవారం ఎంపిఏ ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ 'థియరీ నాట్యం రస పరిశీలన' అనే అంశంపై రాత పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు పరిశీలకులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు వ్యవహరించగా చీఫ్ సూపరింటెండెంట్ గా డాక్టర్ చింతా రవి బాలకష్ణ వ్యవహరించారు. ఈ పరీక్షకు మొత్తం 18 మందివిద్యార్థులు హాజరయ్యారు. కాగా బుధవారం తో రాత పరీక్షలు ముగుస్తాయని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చింతా రవి బాలకష్ణ తెలిపారు.

మునిసిపల్ కమిషనర్‌ను శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్‌ని మర్యాద పూర్వకంగా జనసేన పార్టీ తరుపున గుడివాడ నియోజకవర్గ జనసేన ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుడివాడ మున్సిపాలిటిలో జరగవలిసిన పలు అభివద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా వేసవి మంచి నీటి సరఫరా గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలో ఇంటి స్థలం లేనివారు, నివేశనా స్థలానికి అర్హులైన వారు ఇంటి స్థలం మంజూరు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దార్ ఎం. కుసుమకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ ఫర్ ఆల్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగా పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు భూమి అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మండలంలోని 16 గ్రామాలలో ఇంటి స్థలం పొందడానికి అర్హత గలవారు ఆయా గ్రామాల్లోని సచివాలయాల వద్ద దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు.

శ్రీ కళా వేదిక వార్షికోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఉక్కు కళా వేదికలో సోమవారం శ్రీ కళావేదిక ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. అనేకమంది గాయకులు, కవులు, చిత్ర కళాకారులు తమ ప్రతిభతో కార్యక్రమానికి విచ్చేసిన వారిని అలరించారు. కార్యక్రమం చివరి వరకు విద్యార్థినుల యొక్క కూచిపూడి భరతనాట్యాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. కవి సరికొండ నరసింహారాజు, ఆధ్యాత్మిక ప్రవచనకర్త రామానుజన్, అక్షర చిత్రకారులు ప్రసాద్ బాబును ఘనంగా సత్కరించారు. మీసాల బాబ్జి ఘంటసాల పాటలతో కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా తట్ట రామానుజన్, గౌరవ అధ్యక్షులు వడ్డేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొండూరు నాగేశ్వరరావు, ట్రెజరర్ సంగెపు బుజ్జి, కార్యక్రమ నిర్వాహకులు వరస శ్రీనివాసరావు, రామానుజన్, వసంత లక్ష్మి, కవులు బత్తుల బ్రహ్మయ్య, అద్దంకి సుధాకర్, నాట్య గురువులు లక్ష్మీ, నరేష్, భారతి, జగ్గయ్యపేట పట్టణ ప్రముఖులు, ప్రజలు, కళాభిమానులు, మహిళలు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రజలందరికీ టీకాల గురించి, మహిళలు గర్భసంచి, పేగు కేన్సర్లు, ఆరోగ్యం పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని విజయవాడ గైనకాలజిస్ట్ సొసైటి ప్రెసిడెంట్ ప్రముఖ మహిళా వైద్యులు డాక్టర్ మల్లవరపు త్రిపుర సుందరి అన్నారు. మండలంలోని లింగాల గ్రామంలో శివాలయం వద్ద మహిళలకు కేన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ వ్యాధినైనా తొలి దశలోనే గుర్తించి తగిన చికిత్స చేసుకోవాలని, అవగాహన లేమితో అశ్రద్ధ చేస్తూ ఉంటే అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, అది చివరకు ప్రాణాంతకంగా మారి మానసికంగా ఆర్థికంగా కుంగిపోవలసి వస్తుందని తెలిపారు. కలుషిత ఆహారం, నీరు, తీసుకునే సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రక్తహీనత వల్ల అనేక సమస్యలు మహిళలు ఎదుర్కొంటున్నట్లు, సమతుల ఆహారం తీసుకోవడం వల్ల మహిళలు ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ తొండపు జగన్ మోహన్ రావు, జయప్రద ఫౌండేషన్ సిఇఒ చాముండేశ్వరి, లింగాల, గంగవల్లి, పోచవరం గ్రామ మహిళలు పాల్గొన్నారు.

పెద్దవరం కొండను కొల్లగొడుతున్న అక్రమార్కులు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం పెద్దవరం గ్రామ శివారు చెరువు కొమ్ము పాలెం గ్రామానికి చెందిన అధికార, ప్రతిపక్ష నాయకులు సిండికేట్ అయి ఇరు గ్రామాల్లో అభివృద్ధి పేరు చెప్పి అక్రమంగా మట్టిని అమ్ముకుంటున్నారు. ఓవర్ లోడ్‌తో తిరగటం వల్ల కొత్తగా పోసిన తారు రోడ్డు మొత్తం ధ్వంసమవుతుంది. అక్రమంగా కొండను కొల్లగొడుతున్న మిషన్లను అధికారులు అదుపులోకి తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

నందిగామలో పెద్ద వరం కొండను తవ్వి మట్టి తరలిస్తున్న దృశ్యందృశ్యం

తపాలా శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - వత్సవాయి : తపాలా శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించటం చాలా అభినందనీయమని హాస్పిటల్ గౌరవాధ్యక్షులు వావిలాల రజనీకాంత్ శర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో తపాలా శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ వద్ద ఉచిత సేవా శిబిరాలను నిర్వహించారు. ఈ సేవా శివరాలకు 200 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా విజయవాడ ఎంజె నాయుడు హాస్పిటల్ ఎముకలు- కీళ్లు- వెన్నుపూస- మోకాళ్ళ నొప్పులు తదితర సమస్యలపై, అమరావతి ఐ హాస్పిటల్ వారు కూడా ఉచిత నేత్ర శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు సీనియర్ సూపరింటెండెంట్ పోస్ట్ ఆఫీస్ అధికారి నరసింహ స్వామి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఎంజె.నాయుడు, డాక్టర్ వంశీవృష్ణ, డాక్టర్ రవితేజ డాక్టర్ నాదెండ్ల వినోద్, డాక్టర్ కేతినేని శైలజ పర్యవేక్షించారు. ఈ శిబిరం ద్వారా 189 మంది రోగులు విశేష ప్రయోజనం పొందారు.

రోగులను వివరాలడుగుతున్న వైద్య బృందం

ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జమ్మూకాశ్మీర్ పహల్గాం ఉగ్రవాద దాడిని ప్రతిఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలని, అమాయకులైన పర్యాటకులపై దాడిచేసి ప్రాణాలు తీయడం అమానుషమని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి పి.రమేష్ అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల్లో రాష్ట్రానికి చెందిన నెల్లూరు జిల్లా కావలి వాసి మధుసూదనరావు కుటుంబ సభ్యులు, దాడిలో అసువులు బాసిన ఇతర భారతీయుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసేందుకు ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల హృదయాలను ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసిందని భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతీయ ప్రజల ఐక్యతను దెబ్బతీసేందుకు చేసిన ఇలాంటి దాడులను ప్రతిఒక్కరూ ఖండించాల్సిన అవసరముందన్నారు. ఏపీ ఎన్‌జీవో జిల్లా కార్యదర్శి పి. రమేష్ నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ముష్కరులు దాడిలో అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు.

విజయవాడలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

జగ్గయ్యపేట : జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కోట కృష్ణ మాట్లాడుతూ హిందూ, ముస్లింల మధ్య గొడవలు సృష్టించడానికి ఉగ్రవాదులు దాడులకు పాల్పడటం హేయమైన చర్య అన్నారు. ఉగ్రవాదులకు కులం, మతం, ప్రాంతం అనేది ఉండదని అన్నారు. పర్యాటకులపై జరిగిన దాడిని అందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, కోట రవికుమార్, రావిళ్ళ శేషు వివి రాంప్రసాద్ భాస్కర్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కూచిపూడి సుధాకర్ మోరే కిషోర్ రవి తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

దుర్గమ్మను దర్శించుకున్న ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ఇస్రో మాజీ చైర్మన్ ఎస్‌పి సోమనాథ్ సోమవారం దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ సలహాదారుడిగా నియమితులైన ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) మాజీ చైర్మన్ డాక్టర్ ఎస్‌పి.సోమనాథ్ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు.

దారితప్పిన ముగ్గురు పిల్లలను పోలీసులకు అప్పగింత

ప్రజాశక్తి - తిరువూరు : దారి తప్పిపోయిన ముగ్గురు పిల్లలను గ్రామస్తులు పోలీసులకు అప్పగించిన సంఘటన సోమవారం ఎర్రమడులో చోటు చేసుకుంది. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన నాంచారమ్మ (10), చెంచయ్య (07), వెంకటేశ్వరమ్మ ఎర్రమాడు పొలాల్లో ఉన్నారు. గ్రామస్తులు వారిని చూసి ఆశ్రయం ఇచ్చి స్టేషన్‌కు తీసుకుని వచ్చారు. దారి తప్పి వచ్చిన వీళ్ళను తల్లిదండ్రులు వివరాలు అడగ్గా తమది తాడేపల్లి అని, తమ తల్లితండ్రులు చెత్త సామానులు ఏరుకుంటారని మాత్రమే చెబుతున్నారని, తల్లిదండ్రుల పేర్లు చెప్పటంలేదని ఎస్ఐ తెలిపారు. వీళ్లను గుర్తించిన వారు 94407964 51, 8332983 806 సెల్ నెంబర్లకు ఫోన్ చేసి తెలపాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని చిట్యాల గ్రామంలో వేం చేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవాన్ని మే 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణ ధర్మకర్త మారెళ్ళ పుల్లారెడ్డి - నాగమణి దంపతులు తెలిపారు. 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పలు కార్యక్రమాలుంటాయని తెలిపారు.

వేలం పాట వాయిదా

ప్రజాశక్తి - వత్సవాయి : జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానానికి హక్కు కలిగిన భూమిని వేలం నిర్వహించగా ఎవరూ ముందుకు రాకపోవడంతో వేలం వాయిదా వేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వత్సవాయి మండలం, భీమవరం గ్రామంలోని భూమి సర్వే నెం.60లో య.19.32 సెంట్లు మెరక భూమి కౌలుకు సోమవారం ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించగా ఎవరు ముందుకు రాలేదు. భీమవరం గ్రామంలోని శ్రీ రాజగోపాల స్వామి దేవాలయ ప్రాంగణంలో సిహెచ్. హరిదుర్గ నాగేశ్వరరావు, కార్యనిర్వహణా ధికారి, వేణుగోపాల స్వామి దేవస్థానం, తోట్లవల్లూరు వారి పర్యవేక్షణలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు తరుపున పి.రామ్ ప్రసాద్ సమక్షంలో సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలంలో పాల్గొన్నారు.

మేడే జెండావిష్కరణలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - వత్సవాయి : మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలని, కార్మిక హక్కుల కోసం మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ లేబర్ కోడ్స్ రద్దుకు కార్మికులు పోరాటాల్లో పాల్గొనాలని సిఐటియు జిల్లా నాయకులు సోమేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న సిఐటియు కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ముఠా, రవాణా తదితర కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి దారా. నాగేశ్వరావు, ఆశా వర్కర్స్ యూని యన్ నాయకులు పి.సుజాత, ఎం. జ్యోతి, అంగన్వాడి యూనియన్, మధ్యాహ్నం భోజన పథకం, ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా వైసిపి

ప్రజాశక్తి - నందిగామ : ప్రతి కార్యకర్తకు అండగా వైసిపి ఉంటుందని నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. సోమవారం నందిగామ వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహన్‌రావు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ అండగా నిలిచిన వారికి రానున్న జగనన్న 2.0లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పట్టణ, మండల కమిటీలు నిర్మాణం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నిర్మాణంలో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం అయ్యి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను జనాల్లో తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్, పట్టణ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కంకిపాడులో...



పమిడిముక్కలలో..

ఉయ్యూరులో...

అవనిగడ్డలో...

వేసవి శిక్షణా శిబిరాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాన్ని జడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీనివాసరావు. బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఇంజనీరు వెల్లంకి కృష్ణప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు వేసవిశెలవుల్లో గ్రంథాలయంలో నెలరోజు లకు పైగా వివిధ అంశాల్లో ఇచ్చే శిక్షణ సద్విని యోగం చేసుకుని విజ్ఞానం సంపాదించుకోవాలన్నారు. పుస్తక పఠనంలో భాగంగా దేశనాయకులు, చరిత్రకారుల గురించి తెలుసుకుని క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. వార్డు కౌన్సిలర్ కోరాడ వెంకటలక్ష్మి, సిద్దార్థా ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. సాంబ శివరావు, గ్రంథాలయ అధికారి బి. రమణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని గ్రంథాలయంలో జరిగే శిక్షణా తరగతులను వినియోగించుకోవాలని పమిడిముక్కల గ్రామ సర్పంచ్ ముళ్ళపూడి సునీత అన్నారు. సోమవారం మండలంలోని కపిలేశ్వరపురం, గురజాడ, అగ్నిపర్రు, మేడూరు, పమిడిముక్కల గ్రంథాలయాల శాఖలో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శులు వెనిగళ్ళ ప్రతాప్, సుబ్బారావు, షరీఫ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లిపర బాబి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు శాఖా గ్రంథాల యంలో వేసవి శిక్షణ శిబిరంలో మొదటి రోజు 30 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు. కథలు చదవడం, కథలు చదివి వినిపించడం, చెస్, క్యారమ్స్ ఇతర గేమ్స్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రంథాలయ నిర్వాహకులు సిహెచ్ రాధాకష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా టి శేషుబాబు, అప్పారావు, మాధవి లత పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** పిల్లలు పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు అన్నారు. సోమవారం గన్నవరం గ్రేడ్ వన్ గ్రంథాలయంలో విజ్ఞాన శిక్షణ శిబిరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పుస్తకాలు చదవడం వల్లనే విజ్ఞానం పెరుగుతుందని అన్నారు. గ్రంథాలయాల్లో తెలివితేటలు పెంపొందించే పుస్తకాలు ఎన్నో ఉన్నాయని, వాటిని చదివితే పిల్లలకు తెలివితేటలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చిమట రామారావు, సీతారామారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు కరుణశ్రీతో పాటు పలువురు ఉపాధ్యాయులు సిహెచ్ యామిని, ఎస్ సౌజన్య, ఎం నాగలక్ష్మి పాల్గొనగా ప్రారంభ కార్యక్రమంలో పుస్తక ప్రదర్శన కథలు చదవడం కథలు చెప్పడం నేర్పించారు. ఈ కార్యక్రమాలను గ్రంథాలయ అధికారి జే ప్రభుదాస్ పర్యవేక్షించారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-గన్నవరం : పేద కుటుంబాల్లోని పిల్లలు చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు కలుగుతుందని ప్రముఖ సంఘ సేవకులు ఈపూరి అనూప్ అన్నారు. గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో ఇంటర్, పదవ తరగతిలో ఉత్తీర్ణులైన 35 మంది పేద విద్యార్థినీ, విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులను ఆదివారం రాత్రి పంపిణీ చేశారు. సెంట్రల్ కస్టమ్స్ కమిషనర్ పులపాక ఆనంద కుమార్ తండ్రి పులపాక వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకాలను స్పాన్సర్ చేశారు. ఐజేఆర్ తెనాలి డివిజన్ అధ్యక్షులు మేకల సురేష్, సూరంపల్లి మాజీ సర్పంచి దేవరపల్లి కోటేశ్వరరావు, సిఎస్ఐ సంఘ పెద్దలు పెదపూడి అచ్చయ్య, పులపాక ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 600 మార్కులకు కాను 587 మార్కులు సాధించి టాపర్గా నిలిచిన సమస్త సభ్యుడు పర్చూరు మురళీకష్ణ కుమార్తె షణ్ముఖ శ్రియను అవనిగడ్డ చైల్డ్హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో సమస్త కార్యదర్శి దివి లీలా కష్ణ ఆధ్వర్యంలో సభ్యులు షణ్ముఖ శ్రియ చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అదే పట్టుదలతో పై చదువులలో కూడా స్టేట్ ర్యాంకు సాధించి కన్న తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని దీవించారు. ఉపాధ్యాయులు పండ్రాజు వరప్రసాద్, యా సం శోభన్ బాబు, అన్నపురెడ్డి కష్ణ, మోపిదేవి శ్రీనివాసరావు, బండి శ్రీనివాసరావు, నీలకంఠం రామ్మోహన్రావు పాల్గొన్నారు

ప్రధాని పర్యటనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ అధికారులు, కూటమి నాయకులు సమిష్టిగా పనిచేసి వచ్చేనెల 2వ తేదీ దేశప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ను జయప్రదం చేసెందుకు చేపట్టాల్సిన చర్యల పై అధికారులు, కూటమి నేతలతో సోమవారం సాయంత్రం గన్నవరంలోని తన కార్యాలయం లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించేదుకు వస్తున్న ప్రధాని బహిరంగసభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా చూడాలని కోరారు. సభకు వచ్చే ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ఆహారం, తాగునీరు అందుబాటులో ఉంచుతామన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం నుండి సుమారు 20 వేలమంది హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకష్ణ, డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, ముల్పూరి సాయికళ్యాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ అమరావతి పర్యటన సభ విజయవంతానికి సన్నాక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన జిల్లా ఉపాధ ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాథ్ ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతంలో భాగస్వామ్యం అవుతామని మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు పేర్కొన్నారు.రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభంలో భాగంగా మే నెల రెండో తేదీన జరిగే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతానికై గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాల యం (ప్రజా వేదిక)లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వ ర్యంలో సోమవారం కూటమి పార్టీల నేతల సమావేశాన్ని నిర్వహించారు. గుడివాడ టిడిపి పరిశీలకురాలు నూకాలమ్మ యాదవ్, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పుష్పావతి పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్‌తో బండి రామకృష్ణ

మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా బండి రామకృష్ణ

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : కృష్ణా జిల్లా కో-ఆపరేటివ్ మార్కెట్ సొసైటీ (మార్క్ఫెడ్) చైర్మన్‌గా జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జి బండి రామకృను నియమించారు. మచిలీపట్నం నియోజవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధికి క్రియాశీలకంగా వ్యవహరించిన రామకృష్ణను మార్కెట్ సొసైటీ చైర్మన్ పదవి వరించడం పట్ల ఆయన అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి అత్యంత నమ్మకమైన వ్యక్తిగా రామకృష్ణ తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారు.

అర్జీలను త్వరగా పరిష్కరించాలి : కమిషనర్

అర్జీలను స్వీకరిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. విఎంసిప్రధాన కార్యాలయంలో ప్రజాఫిర్యాదుల వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడం నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించడంతో పాటు, వాటికి శాశ్వత పరిష్కారం కనుగొనడంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 17 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 4, ఇంజనీరింగ్ 3 , రెవెన్యూ సంబంధించినవి 2, వైద్యఅండ్ ఆరోగ్యం 2, ఉద్యానవనం 1, ఎస్టేట్ 1, పిఒ యుసిడి సంబంధించినవి 3, హౌసింగ్ సంబందించినవి 1 మొత్తం కలిపి 17 ఫిర్యాదులందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ప్రాజెక్ట్. డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సజన, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కష్ణ నాయక్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కోయిల్‌ను సందర్శించిన కార్పొరేటర్లు

ప్రజాశక్తి-విజయవాడ: దక్షిణాది రాష్ట్రాల స్టడీ టూర్ లో భాగంగా సోమవారం నాగర్ కోయిల్ కార్పొరేషన్‌ను విఎంసి కార్పొరేటర్ల బృందం సందర్శించింది. తొలుత కార్పొరేటర్ల బృందానికి అక్కడి కమిషనర్ నిశాంత్ కృష్ణ ఘన స్వాగతం పలికారు. కమిషనర్ నిశాంతకృష్ణకు వైసిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ కార్పొరేటర్లను పరిచయం చేశారు. విజయవాడ నగర భౌగోళిక పరిస్థితి, పారిశుధ్య నిర్వహణ, మొదలుగు అంశాలను ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ అక్కడి అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా నాగర్ కోయిల్ మేయర్ మహేష్ మాట్లాడుతూ స్టడీ టూర్‌లో భాగంగా విజయవాడ కార్పొరేటర్ల బృందం తమ నగరానికి రావటం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. నాగర్ కోయల్ కార్పొరేష్‌లో 54 డివిజన్లు ఉన్నాయని, కార్పొరేషన్‌ను నాలుగు జోన్ లుగా విభజించి పరిపాలన నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌన్సిల్ నిర్వహణ విధానం, అధికారుల పని విధానం తదితర అంశాలను విఎంసి కార్పొరేటర్ల బృందంతో పంచుకొన్నారు. 6 ఎంఆర్ఎఫ్ ప్లాంట్‌లతో పారిశుధ్య నిర్వహణలో వ్యర్థాలను వేరు చేస్తున్నామని, పారిశుధ్యం నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏజెన్సీలతో వ్యర్థాలను సేకరిస్తున్నారని అన్నారు. కీ-పర్ఫామెన్స్ ఇండెక్స్ ద్వారా వారి పనితీరుని చూస్తారని అన్నారు. వ్యర్థాల సేకరణలో తూగే కాట ద్వారా ఆ వ్యర్థాలు ఏ ప్రాంతం నుండి వచ్చిందో జిపిఎస్ ద్వారా వారు ట్రాక్ చేయగలరని అన్నారు. తద్వారా ఇంటి నుండి చెత్త సేకరణ 100శాతం జరుగుతుందని తెలిపారు. వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ప్రభుత్వం డ్యాం నుంచి ప్రత్యేకంగా త్రాగునీటి కోసం నీరు విడుదల చేస్తుందని అన్నారు. తద్వారా త్రాగునీటి సరఫరాలో నగర ప్రజలకు ఎటువంటి లోపం లేకుండా చూసుకుంటారని తెలిపారు. అంతేకాకుండా వేసవి దృష్ట్యా ప్రజలకు హీట్ ప్రివెన్షన్ కిట్ లో భాగంగా ఒఆర్ఎస్, టోపీ, కూలింగ్ గ్లాసులు, వంటి వేసవి కాలంలో ప్రజల ఆరోగ్యంలో కోసం ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. నాగర్ కోయల్ కార్పొరేషన్ కమిషనర్ నిశాంత్ కష్ణ మాట్లాడుతూ నగరంలో కోణం ప్రాంతములో ఒక నాలెడ్జ్ సెంటర్ ను కార్పొరేషన్ వారు ఉచిత లైబ్రరీ సౌకర్యాన్ని కల్పించారని, 5300 చదనపు అడుగుల విస్తీర్ణంలో, రెండంతస్తుల భవనాన్ని నిర్మించారాని, నగర ప్రజలకు ఉచితంగా చదువుకునే సౌకర్యం కలుగుతుందని, కంప్యూటర్ వైఫై వసతులతో పోటీ పరీక్షలకు చదువుకునే వారికి ఎంతగానో ఉపయోగపడే విధంగా ఈ నాలెడ్జ్ సెంటర్ అందుబాటులో ఉంటుందని అన్నారు.తదుపరి కార్పొరేటర్ల బృందం క్షేత్ర స్థాయిలో కోణంలో గల నాలెడ్జ్ సెంటర్ పరిశీలన చేసిన సందర్భంలో భవన నిర్మాణం, గదులు వెస్తీర్ణం తదితర అంశాలని కమిషనర్ నిశాంత్ కష్ణ తెలిపారు. తమ కార్పొరేషన్‌లోజరుగతున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించేందుకు విజిట్ చేయాలని నాగర్ కోయల్ మేయర్, కమిషనర్‌లను విఎంసి కార్పొరేటర్ల బృందం ఆహ్వానించింది.

నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రిలే దీక్షలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా రిలే నిరాహార దీక్షా కార్యక్రమం సోమవారం చేపట్టారు. గత నాలుగు నెలలుగా ఎపిపిటిడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ముఖ్యంగా ఉద్యోగ భద్రతకు సంబంధించి 1/2019 సర్క్యులర్‌ని అమలు పరచకుండా కాలయాపన చేస్తున్న మేనేజ్‌మెంట్ వైఖరికి నిరసనగా ఎన్‌ఎంయుఎ నిర్వహిస్తున్న నాలుగో విడత ఉద్యమ కార్యాచరణలో భాగంగా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.మోహన్ పాల్గొని మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయకుండా యాజమాన్యం ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆర్టీసీలో పాత వైద్య విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్స్ వెంటనే అమలు చేయాలని మహిళలకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేయాలని కోరారు. పరిష్కరించక పోతే రాష్ట్ర కమిటీ తీసుకున్న కార్యాచరణకు డిపిటిఒ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అవసరమైతే అసెంబ్లీని సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు.

వార్డు విద్యా కార్యదర్శుల జెఎసి ఏర్పాటు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వార్డు సచివాలయ ఉద్యోగుల ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐదు ప్రధాన సంఘాలతో జెఎసి ఏర్పాటైనట్లు కన్వీనర్ మన్నె రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగజన్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీ అసోసియేషన్, వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీ అసోసియేషన్లు జేఏసీగా ఏర్పడినట్లు చెప్పారు. జేఏసీ చైర్మన్‌గా పి.అశ్వర్థప్ప, అధ్యక్షులుగా తోటకూర కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ పివి.కిరణ్ కుమార్ యాదవ్, కో కన్వీనర్‌గా మీసాల రఘు, బి.పుల్లారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. వార్డు సచివాలయంలో అర్బన్ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా కంప్యూటర్ సైన్స్ లో గ్రాడ్యుయేషన్ కనీస విద్యార్హతతో విద్యా వ్యవస్థకు సంబంధించిన పరీక్ష ద్వారా 3786 మందిని టెక్నికల్ కేడర్‌గా నియమించినట్లు వివరించారు. అయితే కొత్త వ్యవస్థ నిర్మాణ క్రమంలో జరిగిన కొన్ని పొరపాట్ల వల్ల తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రతిపాదిత అడ్మిన్స్ స్టేటస్ సెక్రటరీ పదోన్నతి వల్ల వారిలో ఒకరు కూడా భవిష్యత్తులో జూనియర్ అసిస్టెంట్ కూడా అయ్యే ఈ అవకాశాలు లేవన్నారు. తక్షణమే జీవో నెంబర్ 523 సవరణ చేసి అన్ని ప్రభుత్వ శాఖల్లో సాంకేతిక నిపుణుల కొరతను భర్తీ చేసే విధంగా టెక్నికల్ ఆఫీసర్ పోస్టులు క్రియేట్ చేసి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో కంప్యూటర్ బోధకులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

పి.అశ్వర్థప్ప

మన్నె రాజశేఖర్

ఖజానా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.రవికుమార్

మాట్లాడుతున్న గద్దె రామ్మో హన్‌రావు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : రాష్ట్ర ఆర్థిక శాఖకు వెన్నెముకగా ఉన్న ఖజానా శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసమే నూతన కార్యవర్గం కృషి చేస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.రవికుమార్ అన్నారు. నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య సోమవారం జరిగిన తొలి కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైన ఎకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ డైరక్టర్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, డిప్యూటీ డైరక్టర్ పోస్టులకు తక్షణం డిపిసి నిర్వహించి జూన్ 30వ తేదీలోగా పు అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని ఖజానా శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు వివరించామన్నారు. ఖజానా శాఖ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణం కోసం అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న విజయవాడ తూర్పు నియోజకవర్గ గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దు ఎందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలకు ఉద్యోగులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం సహాధ్యక్షులుగా కె.శ్రీనివాసరావుతో సహా ఏడుగురు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా కే.రాజ్ కుమార్, కార్యనిర్వాక కార్యదర్శిగా బి.శ్రీనివాసరావు, కార్యదర్శిగా జి.శ్రీనివాస్ సహా ఇద్దరు మహిళలతో కలిపి ఏడుగురు సహాయ కార్యదర్శులు, కోశాధికారిగా ఎల్. వి. యుగంధర్ లకు నూతన కార్యవర్గంలో చోటు కల్పించారు. సోమవారం ఉదయం నూతన కార్యవర్గం ఎన్నికలకు ఎన్నికల అధికారిగా డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి పి. కిరణ్ కుమార్, సహాయ ఎన్నికల అధికారిగా గుంటూరు కలెక్టర్ కార్యాలయం తహశీల్దార్ రవికుమార్, ఎన్నికల పరిశీలకులుగా ఒంగోలు రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పి.హనుమంతరావు వ్యవహరించారు. సమావేశ నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన జిల్లా నాయకులకు రాష్ట్ర కార్యవర్గం ధన్యవాదాలు తెలిపారు. మహి వండర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్లాదంగా సాగాయి.

బజాజ్ అలియంజ్ క్లైమేట్ సేఫ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ దాని వినూత్నమైన పారామెట్రిక్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్ క్లైమేట్‌సేఫ్' ప్రారంభించింది. ఈ సందర్భంగా ఎంజి రోడ్డులోని ఓ హోటల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి డాక్టర్ తపన్ సింఘేల్ మాట్లాడుతూ వాతావరణ సంబంధిత ప్రమాదాలు పెరుగుతున్న తరుణంలో, వాతావరణ మార్పుల వల్ల గణనీయమైన ప్రభావానికి లోనైన వారికి ఆర్థిక రక్షణను అందించడానికి ఈ ప్రోడక్ట్ రూపొందించబడిందన్నారు. పరిశ్రమలోనే మొట్టమొదటి క్లైమేట్ రిస్క్ పాలసీ అయిన ఈ ఇన్సూరెన్స్ ప్రత్యేకంగా రిటైల్ కస్టమర్లు, ఆఫీస్‌కు వెళ్లే వారు, ఆటో/టాక్సీ డ్రైవర్లు, రిటైల్ షాప్ యజమానులు, డెలివరీ ఏజెంట్లు, హెూమ్ సర్వీస్ ప్రొఫెషనల్స్, గిగ్ కార్మికులు, ఇంట్లో నివాసించేవారు, తీవ్రమైన వేడి, చల్లని గాలులు, అత్యధిక వర్షపాతంతో సహా వాతావరణ సంబంధిత ప్రమాదాల కారణంగా వాతావరణ సంబంధిత ఆదాయ నష్టం లేదా పెరిగిన ఖర్చులను ఎదుర్కొనే వారి అవసరాలను తీర్చడానికి రూపొందించబడిందన్నారు. బజాజ్ అలియంజ్, క్లైమేట్‌సేఫ్ ఇన్సూరెన్స్ అనేది అధిక విద్యుత్ వినియోగం వల్ల పెరిగిన ఖర్చులు, ఊహించని ప్రయాణ ఖర్చులు, ప్రతికూల వాతావరణం సమయంలో తక్కువ కస్టమర్ల వల్ల తక్కువ అమ్మకాలు, సుదీర్ఘమైన వర్షపాతం వల్ల ఏర్పడిన లీకేజీలు, అత్యధిక వర్షం కారణంగా జరిగే ప్రమాదాలు, రోజువారీ వేతన కార్మికులు ఆదాయం కోల్పోవడం, వరదలు, వేడి గాలుల వల్ల గృహోపకరణ వస్తువులకు నష్టం, ప్రతికూల వాతావరణం కారణంగా కార్యక్రమాల రద్దు మొదలైన ఖర్చులను కవర్ చేస్తుందని చెప్పారు.

ప్రైవేటు పాఠశాలల బకాయిలను వెంటనే చెల్లించాలి

మాట్లాడుతున్న అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఫెడరేషన్ ఆఫ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ అసోసియేషన్ ఎపి రాష్ట శాఖ ప్రతినిధులు పలువురు ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మొగల్రాజపురంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎపి ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.తులసి ప్రసాద్, ఉపాధ్యక్షుడు పరుచూరి శ్రీనివాసరావు, ఇండిపెండెంట్ స్కూల్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీకాంత్ బాబు, ప్రధాన కార్యదర్శి భరత్, ఎపి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సుందర్ రామ్‌లు మాట్లాడుతూ మూడేళ్ళుగా ఇచ్చిన అడ్మిషన్లకు ఫర్ చైల్డ్ ఎక్స్‌పెండిచర్‌ను కమిటీ నిర్ధారించి పాత బకాయిలను చెల్లించి నూతన అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టాలన్నారు. ఆర్‌టిఇ 12 (1) సి అడ్మిషన్లకు తాము వ్యతిరేకం కాదని, గత సంవత్సరం 38 వేలు అడ్మిషన్లు చేశామన్నారు. ఎప్పుడు పిల్లలను బయట పంపలేదు, ఇబ్బంది పెట్టకుండా చదువు చెబుతున్నామని తెలిపారు. ఆర్‌టిఇ యాక్ట్ అడ్మిషన్ల ప్రక్రియపై తాము కోర్టును ఆశ్రయించగా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేస్తున్నామన్నారు.

జగన్‌పై ఎంపి శివనాథ్ విమర్శలు తగదు : విష్ణు

ప్రజాశక్తి - విజయవాడ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపైన ఎంపీ కేశినేని చిన్ని వ్యాఖ్యలు అర్ధరహితమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 11 నెలల కాలంలో దాదాపు రూ. లక్షన్నర కోట్ల అప్పులు చేసి ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ అన్నింటిలోనూ దోపిడీ పెరిగిపోయిందన్నారు. అదే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో నెల నుంచే నవరత్నాల కార్యక్రమాలను అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి దిగ్విజయంగా అమలు చేశారని మల్లాది విష్ణు పేర్కొన్నారు. కానీ కూటమి సర్కార్ ఏర్పడి ఏడాది కావస్తున్న.. సూపర్ సిక్స్ లో ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేకపోయారని విమర్శించారు. కానీ వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను మాత్రం తమ అనుయాయులకు అప్పనంగా ధారాదత్తం చేస్తున్నారని మల్లాది విష్ణు ఆరోపించారు. దీనిపై వివరణ ఇవ్వవలసిందిపోయి.. ఎంపీ కేశినేని చిన్ని మాజీ ముఖ్యమంత్రిని విమర్శించటం ఏమిటని ధ్వజమెత్తారు. కనీసం కేశినేని చిన్నికి తన పార్లమెంట్ నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తెలుసా..? సమాధానం చెప్పాలన్నారు. అటువంటి వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గూర్చి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో మరీముఖ్యంగా ఉమ్మడికృష్ణా జిల్లాలో ఇసుక, మట్టి మాఫియా పేట్రేగిపోతుందని మల్లాది విష్ణు అన్నారు.

తిరుపతమ్మను దర్శించుకున్న ఐఎఎస్ అధికారి శ్రీధర్

ప్రజాశక్తి - వత్సవాయి : ఎనుగంచిప్రోలు మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానం అమ్మవారిని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్.శ్రీధర్ కుటుంబ సమేతంగా తిరుపతమ్మను దర్శించుకున్నారు. ఆలయ రాజ గోపురం వద్ద ఎఇఒ తిరుమలేశ్‌రావు ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో శ్రీధర్ కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం శ్రీధర్ కుటుంబ సభ్యులకు అమ్మవారి, స్వామి వారి శేష వస్త్రాలతో అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలను ఎఇఒ అందజేశారు.

జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో పతకాలు సాధించిన నందిగామ విద్యార్థులు

అబాకస్ పోటీలలో మెరిసిన నందిగామ విద్యార్థులు

ప్రజాశక్తి- నందిగామ : విజయవాడలోని పొట్టి శ్రీరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఆదివారం రాజా ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి అబాకస్, వేదగణితం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 14 రాష్ట్రాలకు చెందిన 1250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నందిగామకు చెందిన శ్రీ అబాకస్ సెంటర్ విద్యార్థులు 12 రకాల అంశాల్లో బహుమతులు సాధించారు. విజేతలను అబాకస్ సెంటర్ నిర్వాహకులు రాజేశ్వరి, కొమరగిరి వాచస్పతి అభినందించారు.

ప్రధాని సభను జయప్రదం చేయండి : ఎంఎల్‌ఎలు

ప్రజాశక్తి - నందిగామ : సువర్ణ అక్షరాలతో అమరావతి పేరు లిఖించబడుతుందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. సోమవారం నందిగామలో టిడిపి నాయకులు సమావేశం జరిగింది. మే 2 ప్రధానమంత్రి అమరావతి పర్యటనను జయప్రదం చేయాలని కోరారు. మే 2న భారత దేశ ప్రధానమంత్రి మోడీ పర్యటనను దిగ్విజయవంతం చేయాలని కోరారు. **జగ్గయ్యపేట :** జగ్గయ్యపేట పట్టణంలో అమ్మని కళాశాలలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలో మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మే రెండో తేదీన జరగనున్న మీటింగ్ కు తమ వంతుగా పట్టణ, గ్రామాల నుండి ప్రతి ఒక్కరు వచ్చే విధముగా చూసి మన ప్రధాన మంత్రి ని గౌరవించుకోవాలని కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.